GSTIN:36FDKPS1308P1ZX
టీ-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
ఈపేపర్, www.tmedia.net.in | యూట్యూబ్ ఫేస్‌బుక్ ఎక్స్ ఇన్‌స్టాగ్రామ్
వార్తలు వీడియోలు ఫోటోలు ఇంటర్వ్యూలు ప్రజా సమస్యలు ప్రత్యేక కథనాలు విశ్లేషణలు
11వ వార్షికోత్సవం 2016 - 2026 ధన్యవాదాలు!
గురువారం 08/10/2026 టీమీడియా మెయిన్ ఎడిషన్ ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

మరోసారి ఉద్రిక్త వాతావరణం



⏭ జంతర్‌మంతర్ వద్ద విపక్ష ఎంపీల ఆందోళన!

టీ మీడియా, అక్టోబర్ 7,ఢిల్లీ బ్యూరో:

దిల్లీలో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా విపక్ష ఇండీ కూటమి ఎంపీలు మరోసారి ఆందోళన చేపట్టారు. మొదట ఓ హోటల్‌లో సమావేశమైన నేతలు, తర్వాత బస్సులో ఎన్నికల సంఘం కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, మోదీ సర్కార్ రాజ్యాంగాన్ని అవమానిస్తోందని ఆరోపించారు. ఈసీ అరాచకాలను దేశం మట్టుత్తం ప్రచారం చేస్తామన్న ఆయన, కేంద్ర ప్రభుత్వ బెదిరింపులకు తలొగ్గేది లేదని తెలిపారు.

ఆశా కార్యకర్తలకు సామాజిక భద్రత



⏭ ఉన్నత విద్యా పాలసీకి, చట్ట సవరణ

⏭ చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం

టీ మీడియా, అక్టోబర్ 7, అమరావతి బ్యూరో :

విదేశీ యూనివర్సిటీల క్యాంపస్‌లకు మార్గం సుగమం చేస్తూ 2026 ఉన్నత విద్యా పాలసీకి, విద్యా చట్ట సవరణకు రాష్ట్ర మంత్రివర్గం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆశా కార్యకర్తల గ్రాట్యుటీ పెంచేందుకు అంగీకారం తెలిపారు. రేపల్లె ఆసుపత్రి అప్‌గ్రేడ్, లువంటి ప్రతిపాదనలకూ కేబినెట్ ఆమోదం తెలిపింది. (మిగతా 2లో)

ఎంపీలను కొడతారా

నేలపై పడుకొని ప్రియాంక గాంధీ నిరసన

టీ మీడియా, అక్టోబర్ 7,ఢిల్లీ బ్యూరో:

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా దిల్లీలో ఇండియా కూటమి ఎంపీలు చేపట్టిన ఆందోళన ఉద్రిక్తంగా మారింది. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో తీవ్ర అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ జంతర్ మంతర్‌కు ర్యాలీగా వెళ్తున్న ప్రతిపక్ష పార్టీల ఎంపీలను దిల్లీ పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే పలువురు ఎంపీలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇదే సమయంలో పోలీసులు తమను ముందుకు వెళ్లకుండా అడ్డుకోవడంతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా రోడ్డు మీదే నేలపై పడుకొని నిరసన వ్యక్తం చేశారు. తనను అక్కడి నుంచి లేపేందుకు ప్రయత్నించగా, మహిళా పోలీసులు తనపై దాడి చేశారని, తన శరీరమంతా గోళ్లతో గాయపరిచారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసీని కలవాలని వెళ్తుంటే ఎంపీలను కొడతారా? అని ప్రశ్నించారు. 'నేను ఇక్కడి నుంచి కదిలేది లేదు. కేవలం ఎన్నికల సంఘాన్ని



కలవాలనుకున్న ఎంపీలతో వారు ప్రవర్తించే తీరు ఇదేనా? ఈ విధంగా ఎంపీలను కొడతారా? మహిళా పోలీసులు నన్ను గోళ్లతో గాయపరిచి కిందికి తోసేశారు. వారి బలగాలను వెనక్కి పిలవమనండి' అని ప్రియాంక గాంధీ వాద్రా ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పోలీసులు జంతర్ మంతర్ సమీపంలోని ఆందోళన స్థలం నుంచి (మిగతా 2లో)

సవరణ ప్రక్రియసాకుతో ఓట్ల తొలగింపునకు ప్లాన్



⏭ బీజేపీ బీఎల్ఏపై కేసు నమోదు

టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్:

ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను అడ్డం పెట్టుకుని అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్న అనుమానాలు తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఫారం-7 దరఖాస్తులు సమర్పించారన్న ఆరోపణలపై హైదరాబాద్‌లో బీజేపీ బూత్ లెవల్ ఏజెంట్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. తెలంగాణలో ఫారం-7 వ్యవహారంలో ఎఫ్ఐఆర్ నమోదు కావడం ఇదే తొలిసారి కావడంతో ఈ అంశం రాజకీయంగా, ఎన్నికల పరంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

ముషీరాబాద్‌లో తొలి కేసు..

ఎన్నికల సమయంలో ఓటర్ల జాబితా సవరణ అత్యంత కీలకమైన అంశం. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు జాబితాలో ఉండటం ఎంత ముఖ్యమో, అనర్హుల పేర్లను తొలగించడం కూడా అంతే ముఖ్యం. అయితే, ముషీరాబాద్ నియోజకవర్గంలో 30 మంది ఓటర్ల పేర్లను తొలగించాలంటూ ఎస్. బాలచందర్ అనే బీజేపీ బీఎల్ఏ ఫారం-7 దరఖాస్తులను సమర్పించారన్నది ప్రధాన ఆరోపణ.ఓ ఎన్నికల అధికారి ఇచ్చిన అధికారిక ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన చిక్కడపల్లి పోలీసులు బీఎన్ఎస్ చట్టంతో పాటు ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద సదరు ఏజెంట్‌పై కేసు నమోదు చేశారు. ఈ దరఖాస్తుల వెనుక ఉన్న నిజానిజాలను వెలికితీసేందుకు పోలీసులు ఇప్పటికే సమగ్ర దర్యాప్తును ప్రారంభించారు.

గోషామహాల్‌లోనూ ఆరోపణలు..

మరోవైపు గోషామహాల్ నియోజకవర్గంలోనూ ఫారం-7 వినియోగంపై (మిగతా 2లో)

ప్రభుత్వ ఉద్యోగులకు దసరా బొనాంజా



⏭ రెండు డీఏలు మంజూరు చేసిన ప్రభుత్వం

టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్ బ్యూరో:

ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుడ్?న్యూస్ చెప్పింది. (మిగతా 2లో)

తక్కువ ధరకే ప్లాట్లు



⏭ కోట్లలో మోసం

⏭ త్రిపుర కన్‌స్ట్రక్షన్‌పై ఫిర్యాదులు

టీ మీడియా, అక్టోబర్ 7, హైదరాబాద్ :

తక్కువ ధరకే ప్లాట్లు నిర్మించి ఇస్తామని చెప్పి తమ నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేసి మోసం చేశారని ఆరోపిస్తూ పలువురు కేంద్ర ప్రభుత్వ, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు హైదరాబాద్ సీసీఎస్ పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు త్రిపుర కన్?స్ట్రక్షన్ కంపెనీ ఛైర్మన్ పసుపులేటి సుధాకర్‌పై ఫిర్యాదు చేశారు. 2021లో సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్‌లో తక్కువ ధరకే ప్లాట్లు నిర్మించి ఇస్తామని త్రిపుర సంస్థ ప్రీలాంచ్ ఆఫర్ ప్రకటించింది.దీంతో పలువురు బీడీఎల్?, సాఫ్ట్?వేర్ ఉద్యోగులు సొంతింటి ఆశతో ఒక్కొక్కరు లక్షల రూపాయలు చెల్లించారు. డబ్బులు తీసుకున్న తర్వాత ప్లాట్ల నిర్మాణం చేపట్టకుండా సంస్థ ప్రతినిధులు కాలయాపన చేస్తూ వచ్చారని బాధితులు ఆరోపించారు. తమకు ప్లాట్లు నిర్మిస్తామని చెప్పి కొనుగోలు చేసిన భూమిని ప్రస్తుతం మరో రియల్ ఎస్టేట్ సంస్థకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు చేపట్టి సుధాకర్‌పై చర్యలు తీసుకొని, తమకు డబ్బులు తిరిగి ఇప్పించాలని బాధితులు పోలీసులను కోరారు.

ప్రపోజల్స్ పేరుతో భారీ మోసం

త్రిపుర కన్?స్ట్రక్షన్ సంస్థలో? అపార్ట్?మెంట్? తీసుకున్న తర్వాత అక్కడే (మిగతా 2లో)



వీబీజీ-రామ్(జీ) పనులను తనిఖీ చేసిన పీడీ

● నాణ్యత,పారదర్శకత పాటించాలని సూచన

టీ మీడియా,అక్టోబర్07,సింగరేణి(కారేపల్లి):
ఖమ్మం జిల్లా సింగరేణి మండలం అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో వీబీజీ--రామ్(జీ) కార్యక్రమం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను పీడీ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.గ్రామంలో కొనసాగుతున్న పనుల పురోగతి,నాణ్యత,అమలు తీరును పరిశీలించి సంబంధిత అధికారులు,సిబ్బందికి పలు సూచనలు చేశారు.అప్పాయిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చేపడుతున్న సామూహిక ఇంకుడు గుంత నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా పనులను చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు.పనుల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.అనంతరం పనుల్లో పాల్గొంటున్న కూలీలతో మాట్లాడి పని ప్రదేశంలో తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.పనులను నాణ్యతతో నిర్వహించడంతో పాటు కూలీలు ప్రమాదాలకు



గురికాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు,మార్గదర్శకాలను పాటిస్తూ అభివృద్ధి పనులను పారదర్శకంగా నిర్వహించాలని పేర్కొన్నారు.గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడేలా ఉండాలని, అందుకు నిర్మాణ దశ నుంచే నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని పీడీ శ్రీరామ్ సూచించారు.వీబీజీ--రామ్(జీ) కింద చేపట్టిన పనులను నిర్దేశిత ప్రమాణాలతో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో అదనపు పథక సంచాలకులు శ్రీదేవి, చలపతిరావు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మ, అప్పాయిగూడెం సర్పంచ్ దండు ప్రవీణ్,సహాయ పథక అధికారి కోటేశ్వరరావు, ఇంజినీరింగ్ సలహాదారు సుధీర్,పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సత్యవతి,క్షేత్రస్థాయి సాంకేతిక సహాయకులు వసంత్, రాంబాబు, పార్వతిచేతిపంపుల మెకానిక్ మోహన్‌రావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పి హెచ్‌సి సందర్శించిన జిల్లా వైద్య అధికారి

టీ మీడియా, అక్టోబర్ 7 ,పెబ్బేరు:
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రము (పి హెచ్ సి) ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ పి హెచ్ సి ఉన్న జనరల్ ఓపి రిజిస్టర్ డెలివరీ రిజిస్టర్ ఇన్ పేషెంట్ రిజిస్టర్ హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు అక్కడ ఉన్న గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయించుకోవాలని చెప్పినారు అలాగే సీజనల్ వ్యాధుల మలేరియా డెంగ్యూ చికున్ గున్యా రాకుండా ప్రతి మంగళ వారం శుక్రవారం రోజు అందరూ డ్రై డే కార్యక్రమం నిర్వహించాలనీ వైద్య సిబ్బందితో చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి డాక్టర్ నదియా సదత్ పల్లె దవాఖాన డాక్టర్ వినీల ఆరోగ్య విస్తరణ అధికారి నర్సింగ్



రావు సార్ హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్ ఫార్మసిస్ట్ కుమారి స్టాఫ్ నర్సింగ్ ఆఫీసర్ లక్ష్మీ డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్ ల్యాబ్ టెక్నీషియన్ విక్టర్ రాజు ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఛలో వరంగల్ జయప్రదం చేయండి



టీ మీడియా ,అక్టోబర్ 7 ,కూసుమంచి:
కాన్సీరామ్ 20వ వర్ధంతి సందర్భంగా అక్టోబర్ 9వ తేదీన చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కూసుమంచి మండల బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షులు శీలం రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన నాయకులతో కలిసి బుధవారం పాలేరులో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. బీసీ ఎస్సి ఎస్టీ లు రాజ్యాధికారాన్ని సాధించాడానికి బహుజన సమాజ్ పార్టీ మాత్రమే సరైన వేదిక అని, బహుజనులందరూ మద్దతు పలకాలని శీలం రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో శీలం రామకృష్ణతో పాటు చెరుకుపల్లి శంకర్, బొంకూరి నాగార్జున, శీలం వేణు, మహేష్, యశ్వంత్, దాసరి మహేందర్, పోలెబోయిన గోపి, తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద లింకులు తెరవొద్దు

● కస్తూర్బా విద్యార్థినులకు పోలీసుల అవగాహన

టీ మీడియా,అక్టోబర్07,సింగరేణి(కారేపల్లి):
ఆన్‌లైన్ లావాదేవీలు నిర్వహించే సమయంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కృష్ణ సూచించారు.బుధవారం కారేపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సైబర్ నేరాలు,రోడ్డు భద్రతపై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై కృష్ణ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న కొద్దీ సైబర్ మోసాలు కూడా కొత్త రూపాల్లో జరుగుతున్నాయని తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో ఆకర్షణీయమైన ప్రకటనలు,బహుమతులు,ఆఫర్ల పేరుతో మోసగాళ్లు ప్రజలను నమ్మించి డబ్బులు కాజేసే ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు.వాట్సాప్‌తో పాటు ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ తెరవకూడదని



సూచించారు.తెలియని వ్యక్తులు పంపే లింకులను తెరవడం,వ్యక్తిగత వివరాలు,బ్యాంకు ఖాతా సమాచారం,ఓటీపీలు ఇతరులతో పంచుకోవడం వల్ల సైబర్ మోసగాళ్ల బారినపడి డబ్బులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు.ఆన్‌లైన్ లావాదేవీల విషయంలో విద్యార్థులు తమ కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలని కోరారు.అదేవిధంగా రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని ఎస్సై సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాలయంప్రత్యేకఅధికారిజి.ఝాన్సీసౌజన్య,ఉపాధ్యాయులుకె.కవిత,జి.అన్నపూర్ణ,సీహెచ్.ఝాన్సీ, కృష్ణవేణి,విజయమమత తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరకే ఫ్లాట్లు

(మొదటి పేజీ తరువాయి)
పక్కన ఉన్న సైట్?ని తీసుకొని అభివృద్ధి చేస్తున్నామని చెప్పి పలువురు దానిలో పెట్టుబడి పెట్టమని సూచించారు. ఇలా కూడా బాధితులను నమ్మించి వారి నుంచి రూ. కోట్లు ఇన్వెస్ట్? చేయించారు. ఈ ఐదేళ్లలో దానిపై ఎలాంటి పోగ్రెస్ లేదు. దీంతో తాము గతేడాది ఫిర్యాదు చేస్తామని చెప్పడంతో తానే న్యాయం చేస్తానని, ఇప్పుడు మధ్యలో అపేస్తే భారీగా నష్టపోతారని చెప్పి త్రిపురా కన్?స్ట్రక్షన్ కంపెనీ చైర్మన్ పసుపులేటి సుధాకర్ తమకు నచ్చచెప్పినట్లు తెలిపారు. ఏడాది గడిచినా న్యాయం జరగకపోవడంతో బాధితులు ఇవాళ పోలీసులను ఆశ్రయించారు.

ఎంపీలను కొడతారా?

(మొదటి పేజీ తరువాయి)
ప్రియాంక గాంధీని బలవంతంగా తరలించారు.
రాహుల్ సహా పలువురు ఎంపీలు అదుపులోకి మరోవైపు లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాహుల్ గాంధీ సహా పలువురు ఎంపీలను కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సుమారు రెండు గంటల పాటు అదుపులో ఉంచుకుని ఆ తర్వాత విడుదల చేశారు. జంతర్ మంతర్‌కు చేరుకునే క్రమంలో భద్రతా బలగాలు భారీగా మోహరించాయి. ఎంపీలు ప్రయాణిస్తున్న బస్సులను కూడా నిరసన ప్రదేశానికి కొంత దూరంలోనే నిలిపివేశారు. ఈ క్రమంలోనే కొందరు కాంగ్రెస్ ఎంపీలు బస్సులపైకి ఎక్కి నినాదాలు చేశారు.

ఆశా కార్యకర్తలకు సామాజిక భద్రత

(మొదటి పేజీ తరువాయి)
సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గ సమావేశం జరిగింది. ఈ క్రమంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. 12 అంశాలపై ఆమోదం, సవరణలు, నిర్ణయాలతో పాటు పలు ఉత్తర్వులకు రాటిఫికేషన్ ఇచ్చింది.ఉద్యాన రంగాన్ని డిజిటల్ బాట పట్టించే ఏపీహెచ్?ఎంఎస్ వ్యవస్థకు ఆమోదం లభించింది. క్యూసీబీఎస్ విధానంలో ఎంపికైన వాసర్ ల్యాబ్స్ ఐటీ సొల్యూషన్స్‌కు రూ.20.62 కోట్లతో ప్రాజెక్టును అప్పగించనున్నారు. ఇందులో రూ.11.77 కోట్లు అభివృద్ధి వ్యయానికి, రూ.8.85 కోట్లు ఐదేళ్ల నిర్వహణ, సేవలకు కేటాయించారు. మొత్తం 72 నెలల పాటు ప్రాజెక్టు అమలు కానుంది. ఆశా కార్యకర్తలకు సామాజిక భద్రత కల్పించేలా కీలక నిర్ణయం తీసుకున్నారు.సేవలో ఉండగానే మరణించే అర్హత కలిగిన ఆశా కార్యకర్తలకు సంవత్సరానికి రూ.5 వేల చొప్పున గ్రాట్యుటీ చెల్లించనున్నారు. ఒక్కొక్కరికి గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు అందుతుంది. ఇందుకు అవసరమైన నిధులను ప్రతి ఏడాది బడ్జెట్‌లో కేటాయించేందుకు అనుమతి ఇచ్చారు. బాపట్ల జిల్లా రేపల్లెలోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి ఆమోదం తెలిపారు. ఇందుకు రూ.58.42 కోట్ల అంచనా వ్యయం కేటాయించనున్నారు. 66 అదనపు పోస్టుల మంజూరుకు కూడా కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.
గిరిజన విద్యార్థులకు రెసిడెన్షియల్ కోచింగ్ విద్య, సంక్షేమ రంగాలకు సంబంధించి ఇప్పటికే జారీ చేసిన పలు ఉత్తర్వులకు కేబినెట్ రాటిఫికేషన్ ఇచ్చింది. తల్లికి వందనం పథకం 2026-27 మార్గదర్శకాలు, పరిపాలనా అనుమతులకు సంబంధించిన ఉత్తర్వులకు ఆమోదం తెలిపింది. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు, ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్లలో డైట్ ఛార్జీల పెంపు ఉత్తర్వులను కూడా రాటిఫై చేసింది. గిరిజన విద్యార్థులకు పోటీ పరీక్షల శిక్షణను మరింత బలోపేతం చేయనున్నారు. విశాఖపట్నం మరికవలసలోని ఏపీ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులకు కేబినెట్ ఆమోదించింది. ఐఐటీ-జేఈఈ, నీట్ కోసం గిరిజన విద్యార్థులకు ఇంటెన్సివ్ రెసిడెన్షియల్ కోచింగ్ అందించనున్నారు.కుప్పం అభివృద్ధికి అవసరమైన భూ కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. చిత్తూరు జిల్లా గుడుపల్లె మండలం నక్కనపల్లెలో 1.69 ఎకరాల గ్రేజింగ్ గ్రౌండ్ పోరంబోకు భూమి వర్గీకరణను మార్చి కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీకి అప్పగించనున్నారు. ఈ స్థలంలో అధికారుల అతిథి గృహం నిర్మించనున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న ప్రభుత్వ పోరంబోకు భూముల ఆక్రమణల క్రమబద్ధీకరణకు సంబంధించిన ఉత్తర్వులకు రెవెన్యూ శాఖ రాటిఫికేషన్ లభించింది. వన్‌టైమ్ చర్యగా అసలు అసైనీలు, వారి చట్టపరమైన వారసులు, మూడో వ్యక్తుల కొనుగోలుదారులు, ఇతర ఆక్రమణదారుల భూముల వర్గీకరణ మార్పు, క్రమబద్ధీకరణకు సంబంధించిన ఉత్తర్వులకు ఆమోదం తెలిపారు.
వసతి విద్యకు మరో అడుగు దేవాదాయ శాఖకు భూమి బదలాయింపునకూ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. వైఎస్సార్ కడప జిల్లా నందలూరు మండలం పాతూరులోని శ్రీ కన్నేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం 7.66 ఎకరాల ప్రభుత్వ భూమిని బదలాయించనున్నారు. భూమి విలువ రూ.60.20 లక్షలుగా అంచనా వేశారు. ఉడా ఎన్‌వోసీ, ఇతర నిబంధనలకు లోబడి ఉచితంగా లేదా మార్కెట్ విలువ చెల్లింపు ప్రాతిపదికన భూమి బదలాయింపును చేపట్టనున్నారు. ప్రకాశం జిల్లాలో గిరిజన, వెనుకబడిన వర్గాల విద్యార్థులకు వసతి విద్యకు మరో అడుగు పడింది. కొండపి మండలం కేజీకే కండ్రికలోని 7 ఎకరాల వాగు పోరంబోకు భూమిని అసెస్డ్ వేస్ట్‌గా వర్గీకరణ మార్చేందుకు ఆమోదం తెలిపారు. ఈ భూమిని ఎంజేపీఏపీబీసీడబ్ల్యూఆర్ఈఐఎస్ బాలుర రెసిడెన్షియల్ స్కూల్, హాస్టల్ ఏర్పాటుకు వినియోగించనున్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు దసరా బొనాంజా

(మొదటి పేజీ తరువాయి)
పెండింగ్‌లో ఉన్న రెండు డీఏలను (2024 జనవరి, జులై) మంజూరు చేస్తూ సర్కారు ఉత్తర్వులను జారీచేసింది. అక్టోబరు జీతంతో కలిపి పెరిగిన డీఏలను చెల్లించనున్నారు. వీటిని జీపీఎఫ్ ఖాతాలో జమ చేస్తారు. సీపీఎస్? ఉద్యోగులకు మొదటి డీఏ 33, రెండో డీఏ 27 వాయిదాల్లో ప్రభుత్వం చెల్లించనుంది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు 2024 నుంచి పెండింగ్‌లో ఉన్న డీఏల్లో రెండు మంజూరు చేసేందుకు మంత్రివర్గం ఇటీవల ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే.డీఏ బకాయిలను వాయిదాల్లో చెల్లిస్తారు. ఆర్థికంగా భారమైనప్పటికీ ఇటీవల ఉద్యోగ సంఘాలతో జరిపిన చర్చల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులకు డీఏ, పెన్షనర్లకు డీఆర్ మంజూరుకు నిర్ణయం తీసుకున్నట్లు రెవెన్యూ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఇటీవల తెలిపారు.

సవరణ ప్రక్రియసాకుతో ఓట్ల తొలగింపునకు ప్లాన్

(మొదటి పేజీ తరువాయి)
వివాదం రేగింది. అక్కడ దాదాపు 122 మంది ఓటర్ల పేర్లకు సంబంధించి ముందే ముద్రించిన ఫారం-7 దరఖాస్తులను సమర్పించారనే ఆరోపణలు వచ్చాయి. అయితే వీటిని పరిశీలించిన బూత్ లెవల్ ఆఫీసర్ వెంటనే ఆ దరఖాస్తులను తిరస్కరించినట్లు అధికారులు వెల్లడించారు.
కుట్ర కోణంపై విమర్శలు.. ఖండించిన బీజేపీ
ఈ తరహా ఫారం-7 దరఖాస్తుల వెనుక ఉద్దేశపూర్వక రాజకీయ కుట్రలు దాగి ఉన్నాయని పలు రాజకీయ పార్టీలు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలను బీజేపీ పూర్తిగా ఖండించింది. ఈ మొత్తం వ్యవహారంలో ఒక స్పష్టమైన నిర్ణయానికి రావడానికి ఎన్నికల అధికారులు, పోలీసులు జరిపే విచారణ అత్యంత కీలకం కానుంది

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



టీ మీడియా,అక్టోబర్ 7 ,పెబ్బేరు:
వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం లోనిబునియాదిపురం గ్రామంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా డిసిసి కార్యదర్శి మోడల వెంకటేష్ సాగర్ కాంగ్రెస్ నాయకులు వనం మల్లేష్ యాదవ్ గ్రామ జిపిఓ దేవన్న గ్రామ డీలర్ మేకల ఎల్లస్వామి మారమని నాగన్న శ్యాంసుందర్ బొగ్గుల సురేష్ వనం శివరాజు వీరపాగ రాముడు వనం రాముడు ఎండి మౌలాలి మారమని శ్రీనివాసులు లబ్ధిదారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

గ్రూప్-2 విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



టీ మీడియా,అక్టోబర్7,చింతూరు:
ఆర్థిక పరిస్థితులు చదువుకు అడ్డంకిగా మారకూడదనే ఉద్దేశంతో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు దీపిక గిరిజన గళం అండగా నిలిచింది. దీపిక గిరిజన గళం చైర్మన్ దీపికా ఆధ్వర్యంలో, లైన్స్ క్లబ్ సహకారంతో గ్రూప్--2 పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు.చింతూరు ప్రాంతానికి చెందిన నలుగురు విద్యార్థులకు, భద్రాచలం ప్రాంతంలో గ్రూప్--2 పరీక్షకు సిద్ధమవుతున్న ఆరుగురు విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అందించారు.సహకరించిన లైన్స్ క్లబ్ సభ్యురాలు ఉషారాణి, శివ పరమేశ్వరి తదితరులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. చదువుకు చేయూత అందించే కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు.

అనుమతి గోరంత.. తవ్వకం కొండంత





⏭ హైవే పేరిట మట్టి గుట్టలు స్వాహా

టీ మీడియా,అక్టోబర్7, ఖమ్మం రూరల్:
హైవే నిర్మాణం పేరిట ప్రభుత్వ భూముల్లో మట్టి తవ్వకాలు ఇష్టారాజ్యంగా జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అనుమతి మేరకు తవ్వాల్సిన పరిమితిని మించి భారీగా మట్టి గుట్టలను తొలగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.హైవే పనుల్లో గ్రావెల్ ఫిల్లింగ్ చేయాల్సి ఉండగా.. పెద్ద సైజు రాళ్లను భారీగా పోసి, వాటిపై పలుచటి మట్టి పొర వేస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. దీనివల్ల రహదారి నాణ్యతపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రశ్నిస్తే "మా ఇష్టం.. ఐదేళ్ల మెయింటెనెన్స్ మాదే" అంటూ సమాధానం ఇస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.కొన్ని కోట్ల విలువైన ప్రభుత్వ మట్టి వనరులు దుర్వినియోగమవుతున్నాయా? హైవే పనుల నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. పెద్ద మొత్తంలో విలువైన మట్టి, రాళ్లను వినియోగిస్తూ ప్రాజెక్టు వ్యయాన్ని తగ్గించుకునే ప్రయత్నం జరుగుతోందా అనే అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి.ఈ వ్యవహారంపై ఎన్‌హెచ్‌ఏఐ, మైనింగ్, రెవెన్యూ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి, అనుమతులకు మించి తవ్వకాలు జరిగాయా? రోడ్డు నిర్మాణంలో నిబంధనలు పాటిస్తున్నారా? అన్నది తేల్చాలని ప్రజలు కోరుతున్నారు. తప్పులు నిర్ధారణైతే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు



టి మీడియా, అక్టోబర్7 , ఖమ్మం రూరల్:
పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చింతపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన పగిళ్ల బుబమ్మ కుటుంబానికి రూ. 10,000 ల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవాలనే ఉద్దేశంతో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంకల్పించిన ఈ ట్రస్ట్ ద్వారా బాధితురాలి కుటుంబానికి ఈ నగదును అందజేసి వారు అండగా నిలిచారు.ఈ ఆర్థిక సహాయం పంపిణీ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులుతోట వీరభద్రం ముత్యం చిన్న కృష్ణరావు వలపు నాగయ్యపగ్గిళ్ల మహేష్ వల్లపు జేజికుమార్అరెంపుల బిగ్ బాస్అ రెంపుల శ్రీకాంత్ తదితరులు పాల్గొని ఆర్థిక సహాయం అందించారు.

సాయమ్మ కుటుంబానికి సీపీఐ(ఎం) చేయూత

⏭పార్టీకి ఆమె మృతి తీరని లోటు: వజ్జా రామారావు

టీ మీడియా,అక్టోబర్07,సింగరేణి(కారేపల్లి):
ఖమ్మం జిల్లా సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామానికి చెందిన సీపీఐ(ఎం) సానుభూతిపరురాలు సుంకర సాయమ్మ ఇటీవల మృతి చెందారు.నిరుపేద కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో సీపీఐ(ఎం) ఎర్రబోడు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు.ఈ మొత్తాన్ని సాయమ్మ కుమారుడు సుంకర నరేష్‌కు పార్టీ నాయకులు అందించారు.ఈ సందర్భంగా సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శివర్గ సభ్యుడు వజ్జా రామారావు మాట్లాడుతూ సాయమ్మ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేవారని గుర్తుచేశారు.పార్టీ చేపట్టే ప్రజా ఉద్యమాలు,కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తూ పార్టీ పట్ల నిబద్ధతతో ఉండేవారని తెలిపారు.ఆమె మృతి కుటుంబ సభ్యులకే కాకుండా పార్టీకి కూడా తీరని లోటని పేర్కొన్నారు.సాయమ్మ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు పండగ కొండయ్య,ఎర్రబోడు శాఖ కార్యదర్శి కుర్సం శ్రీను,నాయకులు బోజెర్ల గోవిందరావు,కాటేపల్లి నవీన్,దమ్మాలపాటి ప్రభాకర్,పూనెం బాబు,కుందనపల్లి పవన్‌కుమార్,పండగ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడి సేవలు అభినందనీయం



టీ మీడియా ,అక్టోబర్7, కూసుమంచి :
గ్రామాలలో గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, బాలింతలకు సరైన సమయములో తగ్గిన పోషక ఆహారం అందిస్తున్న అంగన్వాడి వర్కర్లు సిబ్బంది సేవలు అభినందనీయమని కోక్య తండా సర్పంచ్ హలవత్ వీరయ్య కొనియాడారు. కూసుమంచి మండలం కోక్య తండా అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషక మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలకు అన్న ప్రసన్న జరిపారు.కార్యక్రమంలో సర్పంచ్ వీరయ్య తో పాటు, అంగన్వాడి టీచర్లు, సూపర్వైజర్లు, తల్లులు, గర్భిణీలు స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్లపై డీపీఓ విచారణ

⏭పోషణ కార్యక్రమానికి హాజరైన అధికారులు

టీ మీడియా,అక్టోబర్07,సింగరేణి(కారేపల్లి):
ఖమ్మం జిల్లా సింగరేణి మండలంలో చేయూత పథకం కింద వితంతు,దివ్యాంగుల పింఛన్లకు సంబంధించి జిల్లా పంచాయతీ అధికారి వినోద్‌కుమార్ బుధవారం విచారణ నిర్వహించారు.మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్రప్రసాద్‌తో కలిసి పింఛన్లకు సంబంధించిన వివరాలను పరిశీలించి,అర్హతకు సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.అనంతరం గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రం-2లో నిర్వహించిన పోషణ పక్షోత్సవాలు,గర్భిణులకు శ్రీమంతం,చిన్నారుల అక్షరాభ్యాస కార్యక్రమంలో డీపీఓ వినోద్‌కుమార్,ఎంపీఓ మల్లెల రవీంద్రప్రసాద్ పాల్గొన్నారు.సీడీపీఓ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణులు,బాలింతలతో డీపీఓ మాట్లాడారు.ప్రభుత్వం ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న పోషకాహారం,ఇతర సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.అంగన్‌వాడీ ఉపాధ్యాయులు తయారు చేసి ప్రదర్శించిన వివిధ రకాల పోషకాహార పదార్థాలను డీపీఓ పరిశీలించారు.చిన్నారుల ఆరోగ్యం,పోషణపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని డీపీఓ సూచించారు.చిన్నారుల సంరక్షణలో తల్లిదండ్రులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గాదెపాడు సర్పంచ్ భూక్య రంజిత్‌కుమార్,సీడీపీఓ కే ఉమా, అధికారులు,తల్లిదండ్రులు,పిల్లలు,తదితరులు పాల్గొన్నారు.



కుప్పకూలిన 5 అంతస్తుల భవనం



⏭ గర్భిణి, చిన్నారితో సహా ముగ్గురు మృతి

టీ మీడియా ,అక్టోబర్7, ఢిల్లీ బ్యూరో :
దేశ రాజధాని దిల్లీలోని సీమాపురిలో ఐదంతస్తుల భవనం కుప్పకూలిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో గర్భిణి, ఒక చిన్నారి ఉండడం స్థానికంగా అందర్నీ కలచివేస్తుంది. మరో ఎనిమిది మంది ఈ ప్రమాదంలో గాయపడ్డారు. పలువురు భవన శిథిలాల కింద చిక్కుకున్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో భవనం పక్కనే ఉన్న ఇళ్లు కూడా దెబ్బతిన్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ బృందాలు ఘటనాస్థలంలో సహాయక చర్యలను ముమ్మరం చేశారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిలో కొంతమందిని సురక్షితంగా బయటకు తీశారు. దిల్లీలో నిన్న సంభవించిన భూ ప్రకంపనలు కారణంగానే భవనం కూలి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.కాగా, ఇటీవలే దిల్లీలోని సత్యానికేతన్ ప్రాంతంలో బాలుర పీజీ భవనం కుప్పకూలి ఏడుగురు మృతి చెందిన ఘటన మరువకముందే మరో భవనం కుప్పకూలడం భద్రతా వైఫల్యాలను మరోసారి బట్టబయలు చేసింది.

కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమభద్ధికరించాలి

⏭ సి. ఐ టీ.యూ

టీ మీడియా,అక్టోబర్7,చింతూరు :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖలో సంవత్సరాల తరబడి కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, అప్పటివరకు 100% గ్రాస్ శాలరీ చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు తమ న్యాయమైన హక్కుల కోసం చేస్తున్న పోరాటానికి సీఐటీయూ పోలవరం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని పోలవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ ప్రకటించారు.బుధవారం చింతూరు ఐటిడిఏ ముందు వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులు ఆందోళన చేస్తున్న దీక్ష శిబిరాన్ని సిఐటియు పోలవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, సిఐటియు బృందం సందర్శించారు. సమ్మె చేస్తున్న ఉద్యోగులపై కక్ష సాధింపు చర్యలకు, బెదిరింపులకు పాల్పడకుండా జేఏసీ సంఘాలతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి, సమ్మెకు దారితీసిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వైద్య ఆరోగ్య కాంట్రాక్టు ఉద్యోగులు చేస్తున్న పోరాటం విజయవంతం కావాలని, ఉద్యోగస్తులు అందరూ ఐక్యంగా పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. పోరాటం విజయవంతం అయ్యేవరకు సిఐటియు పూర్తి సంఘీభావంగా ఉంటుందని తెలిపారు. మద్దతిచ్చిన వారిలో సిఐటియు మండల కన్వీనర్ పొడియం లక్ష్మణ్ ,కోకన్వీనర్ కారం సుబ్బారావు, మొట్టశీ రాజయ్య, పట్రా రమేష్, ముర్రం పిడగయ్య, కుంజా శ్రీను తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్లతో ఎమ్మెల్యే పాయం సమీక్ష



అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు

టీ మీడియా, అక్టోబర్ 7 ఆళ్లపల్లి :

పినపాక నియోజకవర్గ పరిధిలోని ఏడు మండలాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై పినపాక ఎమ్మెల్యే, తెలంగాణ శాసనసభ ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ పాయం వెంకటేశ్వర్లు విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. బుధవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మణుగూరు, అశ్వాపురం, పినపాక, బూర్గంపాడు, ఆళ్లపల్లి, కరకగూడెం, గుండాల మండలాల తహసీల్దార్లతో ఆయన సమావేశమై పథకాల అమలు తీరును మండలాల వారీగా పరిశీలించారు?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో ఎలాంటి జాప్యం జరగకూడదని, అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.పేదలకు మంజూరైన ఇళ్ల నిర్మాణ పురోగతిని సమీక్షించారు. నిర్మాణాలు ప్రారంభంకానివి, వివిధ దశల్లో ఉన్నవి, పూర్తయిన ఇళ్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి సొంతింటి కల నెరవేరేలా నిర్మాణ పనులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, పెండింగ్ దరఖాస్తులను త్వరగా పూర్తిచేసి ఏ ఒక్కరూ ఆహార భద్రతకు దూరం కాకుండా చూడాలన్నారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలకు సామాజిక భద్రతా పింఛన్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈ పథకాల కింద వచ్చిన దరఖాస్తులను వేగంగా పరిశీలించి అర్హులకు ఆర్థిక సహాయం త్వరగా అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

?ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అర్హులకు చేర్చడమే లక్ష్యంగా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సమీక్షా సమావేశంలో నియోజకవర్గంలోని ఏడు మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ సిబ్బంది, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సంస్కృత గురుకులంలో తీవ్ర విషాదం



నలుగురు విద్యార్థుల మృతి!

టీ మీడియా, అక్టోబర్ 7, మథుర :

ఉత్తర్‌ప్రదేశ్ మథురలోని బృందావనంలో విషాదం చోటుచేసుకుంది. ఓ సంస్కృత గురుకులంలో వాటర్‌ట్యాంక్ శుభ్రం చేస్తూ విషవాయువులు పీల్చి నలుగురు విద్యార్థులు చనిపోయారు. మరో విద్యార్థి రుద్ర తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. 14 అడుగుల లోతున్న భూగర్భ నీటిసంపు నుంచి దుర్వాసన రావడంతో విద్యార్థులు శుభ్రం చేసేందుకు యత్నించారు. మోటార్ సాయంతో నీటిని తోడిన తర్వాత అడుగున ఉన్న చెత్తను తీసేందుకు మొదట ఓ విద్యార్థి లోపలికి వెళ్లి స్పృహతప్పి పడిపోయాడు. అతడిని కాపాడేందుకు మరో నలుగురు విద్యార్థులు ట్యాంకులోకి దిగి వారంతా అపస్మారక స్థితికి చేరుకున్నారు. వెంటనే గమనించిన స్థానికులు ఐదుగురిని బయటకు తీసి ఆస్పత్రికి తరలించగా నలుగురు మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ ఘటనపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ విచారం వ్యక్తం చేశారు. గురుకులానికి అనుమతులు ఉన్నాయా? విద్యార్థులతో వాటర్ ట్యాంక్ ఎందుకు శుభ్రం చేయించాల్సి వచ్చిందన్న కోణంలో విచారించాలని ఆదేశించారు.

సమస్యలపై బాణం .నక్షత్రం వెలుగులో ఐక్యంగా



మహిళా సదస్సులో ఐక్య కూటమి నేతలు

టీ మీడియా ,అక్టోబర్7, ఖమ్మం:

తెలంగాణ ఆర్టీసీ గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీఎంయూ అశ్వద్ధామ రెడ్డి,ఐఎన్టీయూసీ బలపర్చిన తెలంగాణ ఆర్టీసీ వర్కర్స్ యూనియన్(టిడబ్ల్యూయు) స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్(ఎస్ డబ్ల్యూ ఎఫ్) ఐక్య కూటమి అఖండ మెజార్టీ తో చారిత్రాత్మక విజయం సాధించనున్నదని ఐక్య కూటమి నేతలు గడ్డం లింగమూర్తి,అర్పినేని కృష్ణ,బత్తినేని హనుమంతరావు లు పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్ లో డి.సరిత,కె.మాధవి ల అధ్యక్షతన ఆర్టీసీ ఆత్మీయ మహిళా సదస్సు జరిగింది. సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ ప్రజా సంస్కృతిక కేంద్రం (టిపిఎస్ కే) జిల్లా కన్వీనర్ పారుపల్లి ఝాన్సీ,ఖమ్మం అర్బన్ జిల్లా అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలం లో ఆర్టీసీ కార్మికులు అనేక హక్కులు,సౌకర్యాలు కోల్పోయారని,ఇబ్బందులు,ఆంక్షలు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.అందువల్ల ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా ఉన్న ప్రజా ప్రభుత్వం మద్దతుతో సమస్యలు పరిష్కరించుకొని సంపూర్ణ ఉద్యోగ భద్రత సాధించాలని అందుకని ఐక్య



కూటమి విజయంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఐక్య కూటమి ఖమ్మం రీజనల్ చైర్మన్ గడ్డం లింగమూర్తి,ఐఎన్టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బత్తినేని హనుమంతరావు,టిఎంయు రీజినల్ కార్యదర్శి ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర మహిళా కన్వీనర్ జె.పద్మావతి అశ్వద్ధామ రెడ్డి శక్తి ల కలయికతో ఆర్టీసీ కార్మికులకు మేలు జరగనున్నదని తెలిపారు.

ఎస్ డబ్ల్యూ ఎఫ్ లో చేరిక

ఖమ్మం డిపో ఎంప్లాయిస్ యూనియన్ సీనియర్ సభ్యురాలు షేక్ లాల్ బీ బుధవారం జరిగిన సదస్సు సందర్భంగా ఎస్ డబ్ల్యూఎఫ్ లో చేరారు.ఆమెకు ఎస్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పద్మావతి యూనియన్ కండువ కప్పి సాదరంగా యూనియన్ లోకి ఆహ్వానించారు.లాల్ బీ ని ఐక్య కూటమినేతలు,సభ్యులు అభినందించారు. సదస్సులో టిఎంయు రీజనల్ కార్యదర్శి అర్పినేని కృష్ణ,ఎస్ డబ్ల్యూ ఎఫ్ రీజనల్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ఎస్ డబ్ల్యూ యు రాష్ట్ర కార్యదర్శి బత్తినేని హనుమంతరావు ఐక్య కూటమి రీజనల్ కన్వీనర్ గుర్రం శ్రీనివాసరావు మహిళా నేతలు నాగవీర,కీత పద్మ,సిహెచ్.విజయలక్ష్మి,కె. సంధ్యారాణి ఐక్య కూటమి నాయకులు గుర్రం ఉప్పలయ్య,గుండు మాధవరావు,టి.యాదగిరి,మెరుగు రవీంద్రనాథ్,గుగ్గిళ్ళ రోశయ్య,గడ్డం వెంకటయ్య, చెరుకూరి రామకృష్ణ(ఆర్కే నాయుడు) జ్యోతి, భాగ్యలక్ష్మి, యమున,రేణుక,విజయలక్ష్మి, ఉమారాణి,ఉషారాణి, లక్ష్మి,రమా,మల్లికాంబ,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో మరో దారుణహత్య



వివాహితపై పక్కింటి వ్యక్తి దాడి

టీ మీడియా, అక్టోబర్ 7,విజయవాడ :

విజయవాడలో మరో మహిళ దారుణహత్యకు గురైంది. న్యూ రాజరాజేశ్వరిపేటలో ప్రేమ పేరుతో యువతి దారుణహత్యకు గురైన ఘటన మరువకముందే సూర్యారావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో అలాంటి ఘటనే చోటు చేసుకుంది. కూర్మయ్య బ్రిడ్జ్ సమీపంలో సునీత అనే వివాహితను ఇంటి పక్కనే నివసించే నాగరాజు కత్తితో దాడి చేసి హతమార్చాడు. తీవ్ర రక్తస్రావంతో మహిళ ఘటనాస్థలిలోనే మృతి చెందింది. భయంతో నిందితుడు నాగరాజు కత్తితో పొట్టపైనా, గొంతు పైనా కోసుకున్నాడు.అనంతరం సమీపంలోని కాల్వలోకి దూకగా స్థానికులు అతడిని పట్టుకుని ఆస్పత్రిలో చేర్పించారు. మృతురాలు, నిందితుడు ఇరుగుపొరుగు ఇళ్లల్లోనే నివాసముంటున్నారు. నిందితుడు నాగరాజు మృతురాలు సునీత ఇంటికి వచ్చి పోతుండేవాడు. పాత పరిచయాల నేపథ్యంలో తలెత్తిన గొడవ వల్ల ఈ ఘటన జరిగి ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు. సూర్యారావుపేట పోలీసులతోపాటు క్లూస్ టీం సభ్యులు ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. మరోవైపు హత్య ఘటనకు కారణమేమిటనేది తెలియదని మృతురాలు సునీత భర్త తిరుపాల్ అభిప్రాయపడ్డారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నాణ్యమైన విద్య, మెరుగైన వసతులు

జిల్లా కలెక్టర్ అంకిత్

టీ మీడియా, అక్టోబర్ 7, ములకలపల్లి :

మండలం మూకమామిడి ఏకలవ్య పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షలను పరిశీలించిన కలెక్టర్, ప పాఠశాలలోని ప్రతి తరగతి గదిని సందర్శించిన కలెక్టర్, అక్కడ జరుగుతున్న పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులు రాస్తున్న పరీక్షలను గమనించి, వారి ప్రశ్నపత్రాలు, ఆన్సర్ షీట్లను పరిశీలించారు. పరీక్షల నిర్వహణలో పాటిస్తున్న విధానం, విద్యార్థుల హాజరు, పరీక్షల సమయంలో తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, ప్రధానోపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ రీజియన్ పరిధిలోని ఏకలవ్య పాఠశాలలకు ఒకే ప్రశ్నపత్రాన్ని రూపొందించి పంపిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయులు కలెక్టర్‌కు వివరించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారుఅనంతరం పాఠశాలలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను కలెక్టర్ పరిశీలించారు. మెడికల్ రూమ్‌లో అందుబాటులో ఉన్న మందులు, విద్యార్థులకు అందించిన చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అవసరమైన మందులు, ప్రాథమిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.పాఠశాల కిచెన్ షెడ్‌ను పరిశీలించిన కలెక్టర్, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందిస్తున్నారా లేదా అని





తనిఖీ చేశారు. వంటకు వినియోగిస్తున్న కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. కూరగాయలను నేలపై ఉంచడాన్ని గమనించిన కలెక్టర్, కూరగాయలను నేలపై ఉంచడం వల్ల పురుగులు, క్రిమికీటకాలు చేరి ఆహారం కలుషితమయ్యే అవకాశం ఉందని తెలిపారు. కూరగాయలను ర్యాకులు, బండలపై సురక్షితంగా నిల్వ చేయాలని ఆదేశించారు.కిచెన్ నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించిన కలెక్టర్, ఆహార పదార్థాల తయారీలో తప్పనిసరిగా పరిశుభ్రత ప్రమాణాలను పాటించాలని సూచించారు. వంటకు వినియోగించే కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను శుభ్రంగా కడిగి, నాణ్యతను పరిశీలించిన అనంతరం మాత్రమే వినియోగించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన, తాజా కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వంటశాలను ప్రతిరోజూ శుభ్రపరిచేలా చర్యలు తీసుకోవడంతో పాటు, వంట సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతను పాటించేలా చూడాలని సూచించారు.స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాలు, ఇతర సామగ్రిని క్రమబద్ధంగా నిల్వ చేయాలని ఆదేశించారు. ధాన్యాలు, పప్పులు, కూరగాయలు తదితర వస్తువులను నేలపై ఉంచకుండా ర్యాకులు, బండలపై భద్రపరచాలని, అవసరమైన ఆహార పదార్థాలను మూత ఉన్న డబ్బాలు, కంటైనర్లలో నిల్వ చేయాలని సూచించారు. వంటశాల, స్టోర్ రూమ్‌తో పాటు పాఠశాల పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. మెనూలో భాగంగా విద్యార్థులకు తయారు చేస్తున్న చికెన్ కూర నాణ్యతను కూడా కలెక్టర్ పరిశీలించారు. చికెన్ ఎంత పరిమాణంలో వినియోగిస్తున్నారని, ఒక్కో విద్యార్థికి ఎంత పరిమాణంలో అందిస్తున్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొత్తం 80 కిలోల చికెన్‌ను వంటకు వినియోగిస్తున్నామని, ఒక్కో విద్యార్థికి సుమారు 120 గ్రాముల చొప్పున అందిస్తున్నామని సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. వంట అనంతరం భోజన నాణ్యతను పరిశీలించి, విద్యార్థులకు సమయానికి, నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, ఆరోగ్యకరమైన ఆహారం, అవసరమైన వైద్య సదుపాయాలు అందేలా పాఠశాల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని, పాఠశాల పరిసరాలు, కిచెన్, స్టోర్ రూమ్‌లను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట ములకలపల్లి తాసిల్దార్ స్వాతి బిందు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారుల చట్టం అమలెక్కడ. ..?

● జీవనోపాధికి రక్షణ..

● జనాల కు రహదారి హక్కు

టీ మీడియా, అక్టోబర్ 7, ఖమ్మం బ్యూరో :

వీధి వ్యాపారుల జీవనోపాధిని కాపాడుతూ.. నగరంలో వ్యాపారాలను క్రమబద్ధీకరించేందుకు కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల జీవనోపాధి పరిరక్షణ మరియు వీధి వ్యాపారాల నియంత్రణ చట్టం -- 2014ను తీసుకొచ్చింది.చట్టం లక్ష్యం ఒకవైపు చిన్న వ్యాపారుల జీవనోపాధిని పరిరక్షించడం.. మరోవైపు రహదారులు, పాదచారుల మార్గాలు, రాకపోకలు, పారిశుధ్యాన్ని క్రమబద్ధీకరించడం.అయితే ఖమ్మం నగరంలో ఈ చట్టం ఎంతవరకు అమలవుతోంది? అన్న ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది.

చిన్న వ్యాపారులే లక్ష్యమా?

కూరగాయలు, పండ్లు, చిరుతిళ్లు, తోపుడు బండ్లు, చిన్న ఆహార దుకాణాలు వంటి వ్యాపారాలపై నగరపాలక సంస్థ తనిఖీలు నిర్వహించడం అవసరమే.ప్రజా రహదారులకు, పాదచారుల మార్గాలకు ఆటంకం కలిగించే ఆక్రమణలను నియంత్రించడం నగరపాలక సంస్థ బాధ్యత.

అయితే అసలు ప్రశ్నలు ఇవే..

వీధి వ్యాపారుల పూర్తి సర్వే జరిగిందా?అర్హులైన వ్యాపారులకు వ్యాపార ధ్రువపత్రాలు ఇచ్చారా?వ్యాపార ప్రాంతాలను అధికారికంగా గుర్తించారా?తొలగించే ముందు ప్రత్యామ్నాయ స్థలం కల్పించారా?

అనేక ప్రయోజనాలు ఉన్నాయి.

చిన్న వ్యాపారుల జీవనోపాధి కొనసాగుతుంది. పాదచారులకు నడిచేందుకు స్థలం



కాల్వొడ్డు, గోళ్లపాడు చానెల్, రోడ్డు పక్కన

అందుబాటులో ఉంటుంది.లి రాకపోకల సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది.వ్యాపారులకు నిర్దిష్ట స్థలం లభిస్తుంది.లి పారిశుధ్యాన్ని మెరుగ్గా నిర్వహించవచ్చు.లి వ్యాపారుల వివరాలతో స్పష్టమైన రికార్డు ఉంటుంది.లి నగరపాలక సంస్థకు పర్యవేక్షణ సులభమవుతుంది.

ప్రతికూల వైపు

మరోవైపు వీధి వ్యాపారం పేరుతో రహదారులను పూర్తిగా ఆక్రమించడం, పాదచారుల మార్గాలను మూసివేయడం, వాహనాల రాకపోకలకు ఆటంకం కల్పించడం, చెత్తను రోడ్లపై వేయడం వంటి సమస్యలు ఉంటే వాటిని కూడా నిర్లక్ష్యం చేయలేం.జీవనోపాధి హక్కు ఉంది.. కానీ ఇతరుల రహదారి హక్కుకు భంగం కలిగించే విధంగా వ్యాపారం చేసే హక్కు కాదు.అదేవిధంగా వ్యాపారులపై చర్యలు తీసుకునే సమయంలో కూడా చట్టంలో పేర్కొన్న విధానాలను అధికారులు పాటించాల్సిన అవసరం ఉంది.

వ్యాపార ధ్రువపత్రం ఉన్నవారికి రక్షణ

వీధి వ్యాపారికి చట్టబద్ధమైన వ్యాపార ధ్రువపత్రం ఉంటే, ఆ ధ్రువపత్రంలోని షరతులను పాటిస్తూ వ్యాపారం చేసుకునే అవకాశం ఉంటుంది.ధ్రువపత్రం రద్దు చేయడం, నిలిపివేయడం లేదా వ్యాపార స్థలం నుంచి తరలించడం వంటి చర్యలు తీసుకునే సమయంలో సంబంధిత చట్టపరమైన విధానాలను పాటించాలి.

ఖమ్మం నగరంలో అసలు తెలుసుకోవాల్సిన విషయాలు,ఎంతమంది వీధి వ్యాపారులు ఉన్నారు?ఎంతమందికి వ్యాపార ధ్రువపత్రాలు



ఇచ్చారు?ఎన్ని వ్యాపార ప్రాంతాలను గుర్తించారు?పట్టణ వీధి వ్యాపారుల కమిటీ ఎన్నిసార్లు? ఎంతమందిని తొలగించారు?తొలగించిన వారికి ప్రత్యామ్నాయ స్థలాలు ఇచ్చారా?తనిఖీల్లో అందరికీ ఒకే విధమైన నిబంధనలు అమలు చేస్తున్నారా?

టీ మీడియా ప్రశ్నలు

1. ఖమ్మం నగరంలో చివరిసారిగా వీధి వ్యాపారుల సర్వే ఎప్పుడు జరిగింది?2. సర్వేలో మొత్తం ఎంతమంది వ్యాపారులను గుర్తించారు?2. ప్రస్తుతం ఎంతమందికి వ్యాపార ధ్రువపత్రాలు జారీ చేశారు?2. నగరంలో ఎన్ని వీధి వ్యాపార ప్రాంతాలను అధికారికంగా గుర్తించారు?2. వాటి పూర్తి వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచారా?2. పట్టణ వీధి వ్యాపారుల కమిటీలో ఎవరు సభ్యులుగా ఉన్నారు?2. గత మూడు సంవత్సరాల్లో ఎంతమంది వీధి వ్యాపారులను తొలగించారు?2. తొలగించిన వారిలో ఎంతమందికి ప్రత్యామ్నాయ వ్యాపార స్థలం కల్పించారు?2. వ్యాపార ధ్రువపత్రాలు రద్దు చేసిన సందర్భాలు ఎన్ని ఉన్నాయి?2. చిన్న వీధి వ్యాపారులతో పాటు ఇతర వాణిజ్య ఆక్రమణలపైనా ఒకే విధమైన నిబంధనలు అమలు చేస్తున్నారా?

పరిష్కారం ఏమిటి?

ఖమ్మం నగరానికి వీధి వ్యాపారులు అవసరమే. అదే సమయంలో పాదచారులకు పాదచారుల మార్గాలు, వాహనదారులకు రహదారులు, ప్రజలకు పరిశుభ్రమైన నగరం అవసరం.

వెలుగుమట్ల పేదల సొంతింటి కల సాకారం..



⏭ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

టీ మీడియా, అక్టోబర్ 7, ఖమ్మం:

పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణ పనులను తనిఖీ చేసి, లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, నిర్మాణ దశలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి వెలుగుమట్లలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పరిశీలించారు. గోడల నిర్మాణం, స్లాబ్ పనులు, పైకప్పు పనులు, తుదిదశ నిర్మాణ పనుల పురోగతిని ఒక్కొక్క ఇంటి వారీగా పరిశీలించారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ, నిర్మాణాలను వేగంగా పూర్తి చేసేలా అధికారులు సహకరించాలని కలెక్టర్ సూచించారు. నవంబర్ నెలాఖరు నాటికి ఇళ్ల నిర్మాణాలతో పాటు అంతర్గత రోడ్లు, ఇతర మౌళిక సదుపాయాల పనులను కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ల సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచందర్, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీ కి సీఎం చంద్రబాబు

⏭ రెండ్రోజుల పర్యటన షెడ్యూల్ ఇదే

టీ మీడియా, అక్టోబర్ 7, అమరావతి బ్యూరో:

ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పర్యటనలో భాగంగా మంత్రివర్గ సమావేశం అనంతరం దిల్లీ బయలుదేరి వెళ్లారు. ప్రధాని మోదీ సహా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, జలవనరుల శాఖామంత్రి సీఆర్ పాటిల్, ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ తదితరులతో సీఎం భేటీ కానున్నారు.విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టుతో పాటు బీచ్ కారిడార్ ప్రాజెక్టులను మంజూరు చేయాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేయనున్నారు. ప్రత్యేకించి నదుల అనుసంధానం ప్రాజెక్టు చేపట్టేందుకు అవసరమైన అధ్యయనం చేయించాలని కూడా కోరనున్నారు. ఎల్?నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న కరవు పరిస్థితుల నుంచి ఉపశమనం కలిగించేలా ప్రత్యేక నిధులు మంజూరుపై కూడా ప్రధాని, కేంద్ర హోంమంత్రి అమిత్ షానూ కోరనున్నారు.వచ్చే ఏడాదిలో గోదావరి పుష్కరాల నిర్వహణ కోసం కేంద్ర సహకారం అందించాలని ప్రధాని, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం విజ్ఞప్తి చేయనున్నారు. రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లే అంశంపై కూడా కేంద్ర ఆర్థిక మంత్రితో చంద్రబాబు చర్చించనున్నారు.గోదావరి నది నుంచి పెద్ద ఎత్తున సముద్రంలోకి వెళ్తున్న వరద నీటిని సద్వినియోగం చేసుకునే అంశంతో పాటు నదుల అనుసంధానంపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రితో భేటీలో చర్చించనున్నారు. రేపు 12 గంటలకు దిల్లీలో భారత పరిశ్రమల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే సీఐఐ భాగస్వామ్య సదస్సు కర్టెన్ రైజర్ సదస్సులో కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయుష్ గోయెల్‌తో కలిసి సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు. రాత్రికి దిల్లీ నుంచి అమరావతికి చేరుకోనున్నారు.

విద్యుత్ సరఫరా మెరుగుదలకు ప్రత్యేక చర్యలు

⏭ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాసాచారి

టీ మీడియా ,అక్టోబర్7, ఖమ్మం:

ఖమ్మం విద్యుత్ వలయం పరిధిలో విద్యుత్ సరఫరా పరిస్థితులు, వినియోగదారుల సేవలు, నిర్వహణ, అభివృద్ధి పనుల పురోగతిపై సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ ఇనుగుర్తి శ్రీనివాసాచారి సమీక్ష నిర్వహించారు. ఖమ్మం వలయ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో విద్యుత్ శాఖకు సంబంధించిన పలు అంశాలపై అధికారులతో చర్చించారు.విద్యుత్ అంతరాయాలను నియంత్రించడం, విద్యుత్ సరఫరా మార్గాల పనితీరు, పంపిణీ విద్యుత్ మార్పిడి కేంద్రాల వైఫల్యాలు--మరమ్మతులు, 33 కిలోవోల్టు, 11 కిలోవోల్ట విద్యుత్ మార్గాల నిర్వహణ, ఉపకేంద్రాల పనితీరు, విద్యుత్ వినియోగ పరిశీలన, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు, విద్యుత్ డిమాండ్--వసూళ్లు, కొత్త విద్యుత్ కనెక్షన్ల మంజూరు తదితర అంశాలను సమీక్షించారు.అలాగే తెలంగాణ పారిశ్రామిక అనుమతుల విధానం, ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం, ప్రధానమంత్రి జనజాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్, వాస్తవ సమయ విద్యుత్ పర్యవేక్షణ వ్యవస్థ, సమాచార సాంకేతికత, సమాచార ప్రసార వ్యవస్థ, వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు.వలయం పరిధిలో నిర్మాణంలో ఉన్న కొత్త విద్యుత్ ఉపకేంద్రాలు, 33/11 కిలోవోల్ట విద్యుత్ మార్గాల నిర్మాణం, భవన నిర్మాణ పనులు, విద్యుత్ మార్గాల మార్పిడి పనులు, ఇతర అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని అధికారులను ఆదేశించారు.వినియోగదారులకు నాణ్యమైన,



నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు విద్యుత్ అంతరాయాలను మరింత తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలను క్షేత్రస్థాయిలో కట్టుదిట్టంగా అమలు చేయాలని, వినియోగదారుల ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. విద్యుత్ బిల్లుల వసూళ్లను మెరుగుపరచడంతో పాటు పెండింగ్ అంశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

అదనపు విద్యుత్ సామర్థ్యంపై చర్చ

ట్రాన్స్‌కో సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ వి. రాంబాబుతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఖమ్మం వలయం పరిధిలోని 33 కిలోవోల్ట విద్యుత్ మార్గాలకు నిరంతర విద్యుత్ సరఫరా, ప్రతిపాదిత వివిధ అధిక సామర్థ్య విద్యుత్ ఉపకేంద్రాల మంజూరు, భవిష్యత్ విద్యుత్ అవసరాలకు అనుగుణంగా అదనపు విద్యుత్ సామర్థ్యం కల్పించడం, అధిక సామర్థ్య విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడం వంటి అంశాలపై చర్చించారు.సమావేశంలో సహాయ పరిపాలన అధికారి జి. శ్రీధర్, వైరా విభాగ ఇంజనీర్ వై. రమేష్, సత్తుపల్లి విభాగ ఇంజనీర్ ఎల్. రాములు, ఖమ్మం విభాగ ఇంజనీర్ ఎన్. రామారావు, ఖమ్మం గ్రామీణ విభాగ ఇంజనీర్ చి. నాగేశ్వరరావు, మధిర విభాగ ఇంజనీర్ బి. శ్రీనివాస్, కొలతలు--నిర్మాణ విభాగ ఇంజనీర్ ఎ. కిరణ్ చక్రవర్తి, పౌర నిర్మాణ విభాగ ఇంజనీర్ జి. వెంకటేశ్వర్లు, వ్యయ విభాగ అధికారి ఈ. మురళి, ఆదాయ విభాగ అధికారి కె. శ్రీధర్, ఉపవిభాగ సహాయ ఇంజనీర్లు, సహాయ ఖాతా అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్‌కు స్థల పరిశీలన

⏭ ఎమ్మెల్యే ఆదేశాలతో అంచనాల తయారీ

టీ మీడియా,అక్టోబర్07,సింగరేణి(కారేపల్లి):

ఖమ్మం జిల్లా సింగరేణి మండలం పేరుపల్లి గ్రామ దేవత శ్రీ గురువమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అడుగులు పడుతున్నాయి.వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అంచనాలు రూపొందించేందుకు పంచాయతీరాజ్ శాఖ ఏఈ రాజశేఖర్ బుధవారం స్థల పరిశీలన చేశారు.కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి అనువైన స్థలం,నిర్మాణానికి సంబంధించిన కొలతలు,ఇతర సాంకేతిక అంశాలను పరిశీలించారు.స్థల పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని నిర్మాణానికి అవసరమైన అంచనాలను సిద్ధం చేయనున్నట్లు తెలిపారు.గ్రామంలో వివిధ సామాజిక,సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కమ్యూనిటీ హాల్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు పేర్కొన్నారు.కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చొరవ చూపిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు గ్రామ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పేరుపల్లి గ్రామ సర్పంచ్ బానోతు పద్మావతి,వీరభద్రం,రావూరి శ్రీనివాసరావు,మల్లెల నాగేశ్వరరావు,కంచర్ల



శ్రీనివాస్‌రెడ్డి,కెలోత్ యుగేంధర్,బోళ్ల రమేష్,సజ్జ నాగేశ్వరరావు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.